# 12వ డివిజన్ ధనలక్ష్మీపురం నందు స్థానిక ప్రజల సమస్యలును తెలుసుకునేందుకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 21.
నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, ధనలక్ష్మీపురం నందు స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు కూటమి నాయకులు మరియు స్థానిక వాసులతో కలసి పర్యటించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 12వ డివిజన్ లో 3 కోట్ల 42 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. 12వ డివిజన్ ధనలక్ష్మీపురం సంబంధించిన రోడ్లు, డ్రైన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలకు ప్రణాళికలు రూపొందిస్తాం. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు కూటమి ప్రభుత్వానికి ఎల్లవేళలా మీ ఆశీస్సులు ఉండాలి. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నెల్లూరు రూరల్ ప్రజలపక్షాన నా ప్రత్యేక ధన్యవాదాలు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిపై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పఠాన్ సాబీర్ ఖాన్,12వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు అబ్రహం, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జ్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు కుంచాల విజయ భాస్కర్, జి.జి.హెచ్. అభివృద్ధి కమిటీ చైర్మన్ మడపర్తి శ్రీనివాసులు, నెల్లూరు పార్లమెంటరీ టిడిపి కార్యదర్శి తుమ్మ తనూజ, చింతారెడ్డి పాలెం పి.ఎ.సి.ఎస్. సొసైటీ మెంబర్ అల్లూరి మస్తానయ్య, టిడిపి నాయకులు కుండా వెంకట రమణయ్య, తుంగ రామ సుబ్బయ్య, మావిళ్ళ రవి రెడ్డి, మాలకి ,గౌస్, రెహమాన్, షానవాజ్, రబ్బానీ, ఏసయ్య, జస్వంత్ , సిసింద్రీ మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఇళ్లల్లో చెత్తను వీధుల్లో వేయవద్దు.

**-అపరిశుభ్ర వాతావరణమే అనారోగ్య సమస్యలకు కారణం.**

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 21.
స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో జొన్నవాడ సెంటర్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు నిర్వహించినటువంటి స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డి పాళెం మున్సిపాలిటీలోని జొన్నవాడ సెంటర్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు నిర్వహించినటువంటి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ చెత్తా చెదారాలు ఇతర వ్యర్ధ పదార్థాలను వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని, తడి చెత్తను, పొడి చెత్తను, వేర్వేరు డస్ట్ బిన్ లో వేయాలని, ఇంటిలో మనం కట్ చేసిన కూరగాయల వేస్ట్ కూడా బయట పడవేయకుండా, ఆ వేస్ట్ ను మొక్కలకు వేయడం ద్వారా మొక్కలు బాగా సమృద్ధిగా పెరిగి, పూలు కూడా బాగా కాస్తాయని, తెలియజేశారు...కాలువల్లో చెత్త చదరాలు వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమలు పెరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. ఇళ్లలోని వ్యర్థ పదార్థాలను డస్ట్ బిన్లలో వేసి పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని, విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, , కౌన్సిలర్లు కత్తి నాగరాజు , రాచూరి సత్యం, తాళ్ల వైష్ణవి,కో ఆప్షన్ సభ్యులు ఎస్కే దస్తగిరి, ,ఏఇ, వెంకటేష్, మెప్మా సీఓ నర్మద, ఏఎన్ఎం మోర్ల పద్మ మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది,మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు




# మామిడిలో మంచి దిగుబడికి సస్యరక్షణ చేపట్టాలి

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 21,
మామిడిలో మంచి దిగుబడికి పొందడానికి రైతులు సస్యరక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని మండల ఉద్యానవన శాఖాధికారిని మౌనిక అన్నారు.శనివారం రూరల్ పరిధిలోని మండీపేట కోటూరు నందు మామిడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
జింకు లోపం సాధారణంగా చౌడునేలల్లో ఎక్కువగా వస్తుందని,జింకు లోపమున్న నేలల్లో మొక్కల పెరుగుదల క్షీణించి, పాలిపోయి చనిపోతాయన్నారు. పెరుగుదల దశలో జింకు లోపమున్న ఎడల ఆకులు చిన్నగామారి సన్నబడి,పైకి లేదా క్రిందకి ముడుచు కొనిపోతాయని,కణుపుల మధ్యదూరం తగ్గిపోయి, ఆకులు గులాబీ రేకులవలె గుబురుగా తయారవుతాయి.మొక్కల పెరుగుదల క్షీణించి,కాయల పెరుగుదల,నాణ్యత మరియు దిగుబడి తగ్గిపోతుందని అన్నారు.ఇందుకు
మామిడి పూతదశలో ఆశించే పురుగుల్లో తేనె మంచు పురుగులను ప్రత్యేకంగా చెప్పవచ్చు.
వీటి వలన నష్టం ఎక్కువగా నవంబరు నెల నుంచి మార్చి నెల ఆఖరు వరకు ఉంటుంది.
ఈ పురుగులు ఆశించినప్పుడు పూత పూర్తిగా దెబ్బతిని దిగుబడి తగ్గిపోతుంది.
ఇవి తేనె వంటి జిగురు పదార్థాన్ని విసర్జిస్తాయి.
ఈ జిగురు తినుటకు చీమలు మామిడి చెట్టుపై పాకుతూ కనిపిస్తాయి. మామిడి పూత రాలిపోవడానికి తేనె మంచు పురుగులు ముఖ్య కారణమని చెప్పవచ్చు. మామిడి చెట్లను మూడు రకాల తేనె మంచు పురుగులు ఆశించే అవకాశం ఉంది.ఫిబ్రవరి-ఏప్రిల్ నెలల మధ్య ఆశించే తేనెమంచు పురుగులు లేత కొమ్మలు,చిగుళ్ళు, పూత నుంచి రసాన్ని పీల్చి ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తాయి. జూన్-ఆగస్ట్ నెలల మధ్య ఆశించే తేనె మంచు పురుగులు ఆకుల నుంచి రసాన్ని పీల్చి తమ మనుగడను సాగిస్తాయి.తేనె మంచు పురుగులు విసర్జించిన తియ్యటి జిగురు పదార్థంపై నల్లటి బూజులాంటి మసి తెగులు



వృద్ధి చెంది,కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం ఏర్పడుతుంది.కాయలపై కూడా మసితెగులు ఈ పురుగుల తాకిడి వల్ల ఏర్పడుతుంది. దీనివల్ల కాయలు మార్కెట్ విలువ తగ్గిపోతుంది. చీడ పీడల నుండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె రైతులకు వివరించారు.ఇందులో రైతులు,ఆర్ఎస్కే సిబ్బంది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోయిన బంగారం, నగదును గంటలో పట్టుకున్న పోలీసులు

ఆత్మకూరు పెన్ పవర్ ఫిబ్రవరి 21.
ఆత్మకూరు పట్టణంలో ఓ మహిళ పోగొట్టుకున్న 13 సవర్ల బంగారము, పదిహేను వేల నగదును గంట లోపలే ఆత్మకూరు పోలీసులు కనుగొన్నారు. శివాలయం ప్రాంతంలో నివసించే ఓ మహిళ ఊరికి వెళ్లే క్రమంలో ఆటో ఎక్కి బస్టాండ్ లో దిగే క్రమంలో ఆటోలో తన లగేజ్ లలో ఒక సూట్ కేసు మరిచిపోయింది.. ఈమె దిగిన ఆటో బస్టాండ్ నుండి బయలుదేరి వెళ్లిపోయింది..మురుగళ్ళ కు చెందిన ఆటో డ్రైవర్ రమణయ్య తన ఆటోలో ఉన్న సూట్ కేసును గమనించి శివాలయం వద్ద షాపులో ఉంచి ఈ ప్రాంతానికి చెందిన మహిళ సూట్ కేసు మరచిపోయిందని ఎవరైనా వచ్చి అడిగితే తిరిగి వారికి చేర్చండి అని చెప్పి వెళ్ళిపోయాడు.. సూట్ కేస్ పోగొట్టుకున్న మహిళ కన్నీరు మున్నీరై పోలీసులు ఆశ్రయించింది. పట్టణంలోని సీసీ కెమెరాల ఆధారంతో వీటిని గమనించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు.. పోగొట్టుకున్న వస్తువులు అన్నీ ఉన్నాయో లేదో అని సదరు మహిళల చేత పరిశీలించారు. అన్ని సక్రమంగానే ఉన్నాయని ఆ మహిళా చెప్పడంతో మహిళ మరిచిపోయిన సూట్ కేసును అతి జాగ్రత్త చేసి తన నిజాయితీ నిరూపించుకున్న ఆటో డ్రైవర్ ను అభినందిస్తూ జరిగిన ఘటన గురించి నేడు ఆ కార్యాలయంలో సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి జరిగిన ఘటనను సిఐ వివరించారు... జరిగిన ఘటనపై వేగవంతంగా స్పందించిన స్టేషన్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి కానిస్టేబుల్ కేశవ ను అభినందిస్తున్నానని తెలిపారు..





# తడి పొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలి

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 21,
తడి పొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అన్నారు. స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్ర లో భాగంగా ప్రతినెలా ప్రతి 3వ శనివారము పారిశుధ్య నిర్వహణ కార్యక్రమము నిర్వహిస్తున్న విషయం తెల్సిందే.కాగా జీరో లిట్టర్ గవర్నెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘ కార్యాలయము నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఇందులో కమీషనర్ రమణా రెడ్డి మాట్లాడుతూ.. పురపాలక సంఘ పరిధిలో ప్రజలందరూ 100శాతం తడిచెత్త - పొడిచెత్తను వేరు చేసి పురపాలక సంఘ పారిశుధ్య కార్మికులకు మాత్రమే అందించాలని మరియు చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకూడదని అన్నారు.కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి వార్డు పరిధిలో వార్డు సెక్రెటరీలచే శుభ్రపరిచే స్పెషల్ డ్రైవ్ లను నిర్వహించారు. మరియు ఇంటి కంపోస్టింగ్,కమ్యూనిటీ కంపోస్టింగ్ మరియు టెర్రస్ గార్డెనింగ్ వంటి వాటిని పట్టణ ప్రజలంతా ప్రోత్సహించాలని మరియు వాటిపై అవగాహనా కార్యక్రమాన్ని కల్పించారు.మరియు ప్రస్తుతము ఉన్న స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకు కన్నా మెరుగైన ర్యాంకుకై కృషి చేస్తున్నామని దానికి పట్టణ ప్రజలంతా తమ వంతు భాధ్యతగా సహాయ సహకారాలు అందించవలసినదిగా కోరినారు.తదుపరి పురపాలక సంఘ కార్యాలయము నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్,అసిస్టెంట్ ఇంజనీర్ శిరీష,మెప్మా సిఎంఎం బాబా, పురపాలక సంఘ సిబ్బంది,ఆర్పీలు,




మరియు సచివాలయ సిబ్బంది,పలమనేరు పట్టణ పరిరక్షణ సమితి సభ్యులు,నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే విజయవంతం చేయండి ఎం .పి .డి .ఓ. ఎస్.రంతుల్లయ్య

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఫిబ్రవరి 21.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ను విజయవంతం చేయాలని మండల ప్రజల బుచ్చిరెడ్డిపాలెం మండల ఎం పి డి ఓ . ఎస్ రంతుల్లయ్య . పిలుపునిచ్చారు యూనిఫైట్ ఫ్యామిలీ సర్వే ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర వివరాలను సేకరించటం జరుగుతుంది అని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆశిస్తోంది కాబట్టి ప్రజలు అందరూ ఈ సర్వేకు సహకరించాలని ఆయన కోరారు యూని ఫైట్ ఫ్యామిలీ సర్వే ద్వారా అర్హులైన వారికి మాత్రమే ప్రభుత్వం పథకాలు అమలు చేయటం జరుగుతుందని సర్వే ఆయిన కుటుంబాలకు యూనిక్ ఫ్యామిలీ ఐడి కల్పన ద్వారా సంక్షే పథకాలు వేగంగా వంతముగా అమలు అవుతాయని ఆయన తెలిపారు సర్వే సిబ్బంది ప్రజల దగ్గరికి సర్వే చేయుటకు వచ్చినప్పుడు అవసరమైన సమాచారం సర్వే సిబ్బందికి అందజేసి తగిన సహకారం అందించాలని మండల ప్రజలను ఆయన కోరారు. ఎం పి డి ఓ ఎస్ రంతుల్లయ్య




# సాయిగార్డెన్ సిటీలో లోవోల్టేజ్ సమస్యకు విముక్తి

**-నూతన 100 ఖవాా ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం**

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 21,
గంగవరం మండల కేంద్రంలోని సాయిగార్డెన్ సిటీ నివాసితుల చిరకాల సమస్యకు పరిష్కారం లభించింది.గత కొంతకాలంగా కాలనీలో వేధిస్తున్న లోవోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.
కాలనీ వాసుల విన్నపం మేరకు స్పందించిన ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని మంజూరు చేసిన 100కెవిఏ అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధులు మాట్లాడుతూ..అడిగిన వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అదనపు ట్రాన్స్‌ఫార్మర్ అందుబాటులోకి రావడంతో ఇకపై గృహాలలో విద్యుత్ ఉపకరణాల వినియోగంలో ఎటువంటి అంతరాయం ఉండదని హర్షం వ్యక్తం చేశారు.విద్యుత్ శాఖ నుండి ఏడీఈ జీవన్ కుమార్ రెడ్డి,ఏఈ రామకృష్ణ , లైన్ మెన్ బాలాజీ మరియు సిబ్బంది ఈప్రారంభోత్సవంలో పాల్గొని సాంకేతిక ప్రక్రియను పూర్తి చేశారు.తమ సమస్య పరిష్కారమవ్వడం పట్ల సాయిగార్డెన్ సిటీ కమిటీ మరియు నివాసితులు ఆనందం వ్యక్తం చేశారు.ఇక్కడ ఉన్న అద్వాన్నమైన రోడ్ల సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం జరుగుతుందని ఆశాభావం వ్యర్థం చేశారు.ఈ కార్యక్రమంలో



కాలనీవాసులు పల్లెరుచులు అమరనాథ్ రెడ్డి,ఆనందబాబు, లక్ష్మీనారాయణ గుణశేఖర్,రవీంద్రరెడ్డి, గజేంద్ర,రాజు దేవరాజులు,దేవనాథ్ రెడ్డి,మధుసూదన్, దివాకర్,బైరాగి తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ డైరెక్టర్ గోళ్ళ సుధాకర్ మాతృమూర్తికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రశాంతమ్మ

కోవూరు పెన్ పవర్ ఫిబ్రవరి 21.
విజయ డైరీ డైరెక్టర్ గోళ్ళ సుధాకర్, టిడిపి నాయకులు గోళ్ళ సుదర్శన్ మాతృమూర్తి గోళ్ళ నాగమ్మ స్వర్గస్థులైన వార్త తెలిసి కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బుచ్చిరెడ్డి పాళెం దామరమడుగులోని వారి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాగమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, దామరమడుగు గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్సులు శేషుకుమార్, మస్తాన్, చేనేత సంఘ నాయకులు కెవి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి అవమానంపై కూటమి ఆగ్రహం వైసీపీపై ఘాటు విమర్శలు

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,ఫిబ్రవరి ,21:
పవిత్రమైన సభ సాక్షిగా తిరుమల శ్రీవారిని అవమానించే విధంగా వైసీపీ నాయకులు వ్యవహరించారని ఆరోపిస్తూ శ్రీకాళహస్తిలో కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బొజ్జల సుధీర్ రెడ్డి నాయకత్వం వహించగా, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ర్యాలీ అనంతరం ఉరందూరులోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, "హిందూ దేవతలపై అవమానకర వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకు అలవాటైందని, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడటం తీవ్రంగా ఖండనీయమని" అన్నారు. పవిత్ర క్షేత్రాల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై మరింత ఉందని ఆయన పేర్కొన్నారు.
రాష్ట్రంలో గత వైసీపీ పాలనలో ఆలయాల పట్ల నిర్లక్ష్య ధోరణి పెరిగిందని, దేవాలయాల ఆస్తుల పరిరక్షణలో వైఫల్యం స్పష్టంగా కనిపించిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత హిందూ ధార్మిక క్షేత్రాల అభివృద్ధి, పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసే ఏ చర్యనైనా సహించబోమని హెచ్చరించారు.
కూటమి నాయకులు మాట్లాడుతూ, "పవిత్రమైన వేదికలపై రాజకీయ లాభాల కోసం దేవతలను అవమానించడం ప్రజలు గమనిస్తున్నారు. భక్తి భావాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం మానుకోవాలని" వైసీపీ నేతలకు సూచించారు. ఈ నిరసన ద్వారా భక్తుల మనోభావాలను గౌరవించాలని ప్రభుత్వాన్ని కోరారు.



# చూపు మందగించిందని ఆసుపత్రికి వెళితే... ఉన్నచూపు పోగొట్టారు.

## -ఇదేమిటని ప్రశ్నిస్తే నిర్లక్ష్యం సమాధానం చెబుతూ కాలం దాటవేస్తున్నారు.

## బాధితుడు సాఫ్ట్ వేర్ గిరీష్ ఆవేదన.

తిరుపతి,పెన్ పవర్,ఫిబ్రవరి 21.

కంటి చూపు మందగించిందని ఆసుపత్రికి వెళితే ఉన్న చూపును పోగొట్టారని బాధితుడు ఆరోపించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం తన గోడును వెళ్ళగక్కాడు. సత్యనారాయణ పురానికి చెందిన గిరీష్ సాఫ్ట్వేర్ గా విధులు నిర్వహిస్తున్నాడు అయితే కొంతకాలంగా కంటి చూపు తగ్గడంతో తిరుపతిలోని డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రిని సంప్రదించాడు వైద్యుల సలహాల మేరకు లక్ష రూపాయలు వెచ్చించి ఆపరేషన్ చేయించుకున్నాడు కాగా వారం, నెలలపాటు చూపు రాకపోవడంతో ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రశ్నించాడు. ఆపరేషన్ ఫెయిల్ అయినట్లు గుర్తించిన సిబ్బంది పలు ఆసుపత్రులకు రెఫర్ చేసి పంపారు. కాగా బాధితుడు గిరీష్ మరో ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్ష చేయించుకోవడంతో కంటి చూపు పూర్తిగా పోయిందని తేల్చారు. దీంతో ఆపరేషన్ చేయించుకున్న ఆసుపత్రి యాజమాన్యాన్ని కలవడానికి వెళితే గంటల సమయం నిరీక్షింపజేసి నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని వాపోయాడు. తాను చేస్తున్న ఉద్యోగం కూడా నెలల తరబడి పోకపోవడంతో ఉద్యోగం నుండి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసులను ఆశ్రయించితే క్రైమ్ సంబంధించిన కేసు కాదని కన్స్యూమర్ ఫోరం సంప్రదించాలంటూ సలహాలు ఇస్తున్నారు. చేసేదేమీ లేక సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి, మరో కొంతమంది పెద్ద వ్యక్తుల ఆశ్రయింపుతో మీడియా ముందుకు వచ్చానని వెల్లడించారు.

**తల్లిదండ్రుల ఆవేదన.**

తమ కొడుకు ఉద్యోగం చేస్తున్నాడని, పెళ్లి చేద్దామని అనుకుంటూ కంటిచూపు తగ్గడంతో ఆపరేషన్ కోసం వెళితే ఉన్న చూపు పోయిందని, ఆవేదన వ్యక్తం చేశారు.తాను ఓ పేద కుటుంబానికి చెందిన వ్యక్తినని పట్టుదలతో చదివి ఉద్యోగం సంపాదించి జీవనం ప్రశాంతంగా సాగిస్తున్న క్రమంలో ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యంతో అనుభవం లేని వైద్యులతో జరగడంతో కంటిచూపు పోయిందని వెల్లడించారు.




తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి చేసారు

**23న బాధితులతో ఆసుపత్రి ఎదుట ధర్నా: సిపిఎం**

తిరుపతి ప్రెస్ క్లబ్ లో శనివారం నాటి ఉదయం జరిగిన మీడియా సమావేశంలో బాధితులతో కలిసి సిపిఎం సీనియర్ నేత కందారపు మురళి ప్రసంగించారు. కంటి చూపు పోగొట్టిన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.కార్పొరేటు ఆసుపత్రులను నమ్మితే ముంచుతారని ఎద్దేవా చేశారు. ఈ మీడియా సమావేశంలో బాధితుని తల్లిదండ్రులు రవిచంద్ర, సెల్వి సిపిఎం నేతలు కే వేణుగోపాల్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం

## -ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనం






సంగం పెన్ పవర్ ఫిబ్రవరి 21.

సంగం మండలం దువ్వూరు సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.దువ్వూరు నుండి బుచ్చి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు సంగం వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు ను ప్రమాదవశాత్తు ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి స్వల్ప గాయాలయ్యాయి.స్థానికులు క్షతగాత్రుడిని 108 లో బుచ్చి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.గాయాలైన వ్యక్తిని కొడవలూరు మండలం కి చెందిన చెంచు కృష్ణయ్య గా గుర్తించారు

# కమ్యూనిజమే సమసమాజ నిర్మాణానికి మార్గం

**-: ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలత**

శ్రీకాళహస్తి , పెన్ పవర్, ఫిబ్రవరి ,21:
ప్రపంచ మానవ చరిత్రలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది కమ్యూనిజమేనని ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలత పేర్కొన్నారు. శనివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో నిర్వహించిన 'రాజ్యం–విప్లవం' రెడ్ బుక్ డే సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.కర్ల్ మార్స్ మరియు ఫ్రెడ్రిచ్ ఏంజెల్స్ రచించిన కమ్యూనిస్టు ప్రణాళిక ప్రపంచ సమాజంలో పెను మార్పుకు బాటలు వేసిందని ఆమె తెలిపారు. మానవ చరిత్ర అంతా వర్గపోరాటాల చరిత్రేనని పేర్కొంటూ, కమ్యూనిస్టు ఆలోచన ప్రపంచాన్ని మార్చాలనే సంకల్పంతో ముందుకు వచ్చిందన్నారు. దోపిడీ రహిత సమసమాజ నిర్మాణం లక్ష్యంగా సోషలిస్టు ప్రభుత్వాలు ఏర్పడిన విషయాన్ని ఆమె వివరించారు.




ఈ సందర్భంగా ఆటవిక సమాజం నుంచి బానిస, భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థల వరకు సామాజిక పరిణామాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. కమ్యూనిస్టు స్ఫూర్తితో ప్రతి కార్యకర్త సమానత్వ సమాజ నిర్మాణానికి కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, గురునాథం, ఈశ్వరయ్య, రాధమ్మ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో కాంగ్రెస్ శిక్షణా శిబిరం

## ఏపీ జిల్లా నేతల భారీ హాజరు




శ్రీకాళహస్తి,పెన్ పవర్,ఫిబ్రవరి, 21 :
తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ లోని వికారాబాద్ లో ప్రారంభమైన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ శిక్షణా తరగతులకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు.
ఈ శిబిరంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, చిత్తూరు జిల్లా అధ్యక్షులు దెయ్యాల రమేష్ బాబు, చిత్తూరు నగర అధ్యక్షులు టిక్కీ రాయల్, నెల్లూరు జిల్లా డిసిసి అధ్యక్షులు నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి తదితర జిల్లా, నగర డిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు.
పార్టీ బలోపేతం, కార్యాచరణ దిశానిర్దేశం, నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి వంటి అంశాలపై నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

## శ్రీకాళహస్తిలో ప్రముఖుల సందడి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

# విందులో టీడీపీ నేతల మర్యాదపూర్వక భేటీ

శ్రీకాళహస్తి, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన కేంద్ర మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు మరియు మాజీ పార్లమెంటు సభ్యులు గల్లా జయదేవ్ లకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఊరందరు నందు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ



నాయకులు నాగమల్లి దుర్గాప్రసాద్ మరియు బాలాజీ రెడ్డి మర్యాదపూర్వకంగా ప్రముఖులను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ సమావేశం సౌహార్దభరితంగా సాగి, స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# మానవ సంవేదనలకు ప్రతిరూపం సాహిత్యం - పలమనేరు బాలాజీ



పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 21,
మానవ సంవేదనలకు ప్రతిరూపం సాహిత్యమని,మెరుగైన సమాజ నిర్మాణానికి ఉత్తమ సాహిత్యమే మూలమని ప్రముఖ కవి పలమనేరు బాలాజీ అన్నారు.పిల్లలకు మంచి పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటినుండే అలవాటు చేయాలని,ప్రతి ఇంట్లో కనీసం పదిమంచి పుస్తకాలైనా ఉండాలని,అత్యంత వేగంగా మారుతున్న సమాజాన్ని రచనల్లో రచయితలు చిత్రీకరించాలని ఆయన కోరారు.అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా కడపజిల్లా ప్రొద్దుటూరులో పుట్టపర్తి నారాయణాచార్యులు శాఖా గ్రంథాలయంలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో చిత్తూరు జిల్లాకు చెందిన కవి, రచయిత పలమనేరు బాలాజి 'సామాజిక పోకడలు రచయితల పాత్ర 'అనే అంశంపై ప్రసంగించారు.చికాగో సాహితీ మిత్రులు పక్షాన మెట్టుపల్లి జయదేవ్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
చిత్తూరు జిల్లా రచయితలు పలమనేరు బాలాజి, ఎండపల్లి భారతి ప్రధానోపన్యాసం చేశారు.ప్రముఖ రచయితలు దాదా హయాత్,పాలగిరి విశ్వ ప్రసాద్,జింకా సుబ్రహ్మణ్యం,పద్మనాభరెడ్డి,విరసం వరలక్ష్మి, బసవరాజు,వేణుగోపాల్,బత్తుల రామయ్య,షేక్ పేర్ల మహమూద్ తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భంగా పలమనేరు బాలాజీని ఎండపల్లి భారతిని కడపజిల్లా రచయితలు, చికాగో సాహితి మిత్రులు సత్కరించారు

# తిరుపతి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడిగా ఆరుముళ్ళ వరప్రసాద్

గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,21:
గూడూరు పట్టణానికి చెందిన ఆరుముళ్ళ వరప్రసాద్ తిరుపతి జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ నియామకాన్ని ప్రకటించిన సందర్భంగా ఆయన పార్టీ ఉన్నత నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, సామంచి శ్రీనివాస్, రంగోల గోపి శ్రీనివాస్ మరియు పి.కె. గోపిలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతానికి, ముఖ్యంగా ఓబీసీ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తన వంతు పాత్రను సమర్థంగా నిర్వర్తిస్తానని తెలిపారు.



# మాతృభూమిపై మమకారం.. పేద విద్యార్థులకు అండ

ఏర్పేడు: ఫిబ్రవరి 21, పవర్ పవర్
మండల పరిధిలోని అంజిమేడు పంచాయతీ పోతుమానుగుంట ప్రాథమిక పాఠశాలలో శనివారం ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పేద గిరిజన విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. లండన్ లో స్థిరపడిన అవినాష్ తన కుమారుడు రేయాన్స్ తొట్లి పుట్టినరోజును పురస్కరించుకొని ఈ సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మర్దాల రవిబాబు మాట్లాడుతూ




మాతృభూమిపై మమకారంతో విదేశాల్లో ఉన్న ప్రతిఏటా తన కుమారుడి జన్మదినం సందర్భంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సహాయం అందిస్తున్న అవినాష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈశ్వరరావు ప్రసాద్ ఈసీ సభ్యులు డాక్టర్ డి కోదండరామిరెడ్డి సి ఆర్ పి మునిశేఖర్ రెడ్డి మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఉడతా బ్రదర్స్ కు పనబాక దంపతుల పరామర్శ



గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,21:
ఇటీవల సోదరుడిని కోల్పోయిన గూడూరుకు చెందిన జర్నలిస్ట్ సోదరులు ఉడతా శరత్ యాదవ్, శశి యాదవ్ లను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పనబాక కృష్ణయ్య,తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పనబాక లక్ష్మి దంపతులు పరామర్శించారు.శనివారం గూడూరు పట్టణం తిలక్ నగర్ లోని ఉడతా సోదరుల ఇంటికి పనబాక కృష్ణయ్య విచ్చేసి వారి దివంగత సోదరుడు ఉడతా చెంచలరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.పనబాక లక్ష్మి చర వాణి ద్వారా శరత్,శశి లకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.తమ శ్రేయోభిలాషులైన చెంచలరావు కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పనబాక కృష్ణయ్య వెంట రెట్టపల్లి జనార్ధన్, బెంగుళూరు కార్తీక్,గాలి వెంకటేశ్వర్లు, కిషోర్ నాయుడు తదితరులు ఉన్నారు.

## మైనారిటీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీగా

# నయూమ్ భాష ఎన్నిక

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 21,



మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలమనేరు పట్టణానికి చెందిన చిత్తూరు జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీగా ఎస్.నయుమ్ భాషను ఎన్నుకున్నట్లు మాజీమంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ.మిథున్ రెడ్డితో పాటు చిత్తూరుజిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖాదరవల్లి తెలిపారు. ఈ పదవి రావడానికి సహాయ సహకారాలు అందించిన పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎన్. వెంకటేగౌడకు,రాష్ట్ర కార్యదర్శులు మొగసాల రెడ్డమ్మ కృష్ణమూర్తి,మొగసాల రెడ్డప్ప,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్రమురళీకృష్ణకు, పట్టణ టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డికి,మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాదకు,రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రెటరీ శ్యాంసుందర్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా మైనారిటీ సెల్ జనరల్ సెక్రెటరీ ఎస్. నయూంభాష విలేకరులతో మాట్లాడుతూ...తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన వీరందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.తాను పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

# విద్యార్థులకు బోధించే పద్ధతిని మరింత మెరుగు పరుచుకోవాలి

పలమనేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 21,



విద్యార్థులకు బోధించే పద్ధతిని మరింత మెరుగు పరుచుకోవాలని డిఈఓ రాజేంద్రప్రసాద్ అన్నారు.శనివారం రూరల్ మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పలు విషయాలపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా విద్యాశాఖాధికారి సందర్శించారు.ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమం నిర్వహణ, బోధనా విధానాలు, ఉపాధ్యాయుల పాల్గొనడం వంటి అంశాలను సమీక్షించారు. ఉపాధ్యాయులతో పరస్పర చర్చ నిర్వహించి,తరగతి గదిలో విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరచడానికి ఆధునిక బోధనా పద్ధతులు అనుసరించాలని సూచించారు.ముఖ్యంగా విషయంపై లోతైన అవగాహన కల్పించడం,సాంకేతికత వినియోగం పెంపొందించడం, విద్యార్థి కేంద్రిత బోధనకు ప్రాధాన్యత ఇవ్వడం అవసరమని అన్నారు.అదనంగా పదవ తరగతి ఫలితాలను ఉత్తమంగా సాధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సబ్జెక్టుల వారీగా పనితీరు తక్కువగా ఉన్న పాఠశాలలను సమీక్షించి,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రత్యేక సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది.ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి,ప్రత్యేక శిక్షణా తరగతులు, పునర్విమర్శ కార్యక్రమాలు నిర్వహించి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న పద్ధతులను తమ పాఠశాలల్లో సమర్థవంతంగా అమలు చేయాలని, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు లీలారాణి,బాలసుందరం మరియు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గూటూరు శ్రీధర్ నాయుడు మాతృమూర్తికి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ నివాళులు

నెల్లూరు పెన్ పవర్ ఫిబ్రవరి 21.



కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు గూటూరు శ్రీధర్ నాయుడు మాతృమూర్తి మరణ వార్త తెలుసుకున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నెల్లూరులోని వేదయపాలెంలోని శ్రీధర్ నాయుడు నివాసంలో వారి మాతృమూర్తి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శ్రీ ముత్యాలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా.పాశిం పాశిం సునీల్ కుమార్

గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,21:
గూడూరు నియోజకవర్గంలోని చిల్లకూరు మండలం తూర్పు కనుపూరు గ్రామంలో నిర్వహించనున్న శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ వారి జాతర మహోత్సవం ఏర్పాట్లపై సమీక్షా సమావేశం జరిగింది. గ్రామ దేవాలయం ప్రాంగణంలోని మీటింగ్ హాల్లో అధికారులు,పాలకమండలి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడారు. ప్రతిష్టాత్మకంగా జరిగే ముత్యాలమ్మ జాతర సందర్భంగా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని అధికారులకు సూచించారు.జాతర సమయంలో భద్రత, తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గతంలో జరిగిన చిన్నచిన్న లోపాలు మళ్లీ పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు.
భవిష్యత్తులో ఈ జాతర మహోత్సవాన్ని రాష్ట్ర స్థాయి పండుగగా ప్రకటించే దిశగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.



సమావేశంలో వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళ మిస్సింగ్.

తిరుపతి,పెన్ పవర్,ఫిబ్రవరి 21.



తిరుపతి కొర్లగుంట సంజయ్ గాంధీ కాలనీలో నీవాసముంటున్న మహిళ కనబడుటలేదని భర్త ఫిర్యాదు చేయడంతో ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈస్ట్ ఎస్సై స్వాతి వివరాల మేరకు..... సత్యసాయి జిల్లాకు చెందిన అంజలి రవి భార్యాభర్తలకు 13 ఏళ్ల క్రితం వివాహం కాగా 12 ఏళ్ల చరణ్ కుమారుడు. తిరుమలలో ప్రైవేటు వర్కర్ గా పనిచేస్తున్న రవి ని వదిలిపెట్టిన అంజలి పుట్టింటికి చేరింది, అయితే 3 ఏళ్ల క్రితం పుట్టింటికి వెళ్ళిన మహిళ ఈ ఏడాది జనవరి 29న కొర్లకుంట సంజయ్ గాంధీ కాలనీ లో ఉన్న భర్త కొడుకు చూడడానికి వచ్చింది. అయితే ఈ నెల 15న మళ్లీ కనపడకపోవడంతో పుట్టింటికి వెళ్ళిందని అనుకున్న భర్త అత్తగారిని ఆరా తీశారు. తమ కూతురు రాలేదని అల్లుడుతో చెప్పడంతో ఈస్ట్ పోలీసులు సంప్రదించి ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. పాశిం సునీల్ కుమార్


గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,21:
గూడూరు పట్టణంలో "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏరియా హాస్పిటల్‌ను గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి పరిశుభ్రత ప్రమాణాలు, సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలు, సదుపాయాలు సంతృప్తికరంగా ఉన్నాయని రోగులు వెల్లడించినట్లు తెలిపారు.అలాగే బయోమెడికల్ వ్యర్థాలను బార్‌కోడ్ విధానంలో సేకరిస్తున్న తీరు పరిశీలించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆసుపత్రిలో శానిటేషన్ సిబ్బందితో మాట్లాడి వ్యర్థాల సేకరణ, నిర్వహణ విధానాన్ని సమీక్షించినట్లు తెలిపారు.
హాస్పిటల్ అభివృద్ధి కోసం ఎంఆర్ఐ స్కాన్, ఎక్స్-రే సదుపాయాల ఏర్పాటు చేయాలని, అలాగే నియోజకవర్గంలోని సీహెచ్‌సీ, పీహెచ్‌సీ కేంద్రాలలో మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన వినతిపత్రాన్ని మంత్రివర్యులకు అందజేశానని తెలిపారు. ఈ అంశాలపై మంత్రివర్యులు సానుకూలంగా



స్పందించినట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సకల జీవరాశులలో మానవులకే భాష ఉండడం ఓవరం

పలమనేరు,పెన్ పవర్,
ఫిబ్రవరి 21,సకల జీవరాశులలో మానవులకే భాష ఉండడం ఓవరమని ప్రభుత్వ డిగ్రీకళాశాల తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఇ.వాసు అన్నారు.శనివారం పట్టణంలోని శ్రీవర్రచెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎన్నో వేల కొలది భాషలు ఉన్నాయని ఎన్నిభాషలున్నా ప్రతి ఒక్కరికి వాళ్ల మాతృభాష గొప్పదని మాతృ భాషలో శిశువు పుట్టుక మొదలు వినే భాష కాబట్టి మాతృ భాషలో అభ్యసనం సులువుగా ఉంటుందని,ప్రతి మనిషికి పాశ్చాత్య భాషలు అవసరమే కానీ మాతృభాషను మరవకూడదని అన్నారు.తెలుగు విభాగాధిపతి ఇ.వాసు మాట్లాడుతూ.. మాతృభాష శిశువుకు ప్రాథమిక దశలో చాలా అవసరమని,అందుకే రవీంద్రనాథ్ ఠాగూర్ లాంటి మహానుభావులు మాతృభాషను తల్లిపాలతో పోల్చారని శిశువుకు తల్లిపాలు ఎంత శక్తిని ఇస్తాయో మాతృభాష కూడా అంతే అభ్యసనంలో తోడ్పాటును అందిస్తుందని,కావున ప్రతి ఒక్కరు వారి మాతృభాష ఏదైనా కావచ్చు దానిని నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు.హిందీ విభాగాధిపతి డా. షేక్ బెనజీర్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రపంచంలో పాశ్చాత్య భాషలు అవసరమే కానీ మన మాతృభాషలో అభ్యసనం కొనసాగించడం పరాయి భాషలతో పోలిస్తే చాలా సులభతరమని,ఈ ప్రపంచంలో తమ మాతృభాష కోసం యుద్ధాలు ఉద్యమాలు జరిగినతీరును వివరించి,దీనిని భట్టి మాతృభాష ఎంత గొప్పదో వివరించారు. ఉర్దూ విభాగాధిపతి నిజాముద్దీన్ మాట్లాడుతూ.. తమిళులు వారి మాతృభాషకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో మనం కూడా వారి వారి మాతృభాషలకు ప్రాధాన్యతను ఇచ్చి మన భాషలను కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుబ్బయ్యానాయుడు, డా.ఆర్.వెంకటేష్ బాబు,బాలాజి,కిరణ్ బాబు,డా.రాజేష్,డా నూరుల్లా,ఇంతియాజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# చీటింగ్ కేసు నమోదు.

తిరుపతి,పెన్ పవర్, ఫిబ్రవరి 21.
తిరుపతి కొర్లగుంట మారుతి నగర్ లో నివాసముంటున్న ఓ మహిళ మోసం చేసిందంటూ ఇంటి యజమాని ఫిర్యాదు చేయడంతో చీటింగ్ కేసు నమోదు అయింది. ఈస్ట్ ఎస్ఐ స్వాతి వివరాల మేరకు......... కొర్లగుంట మారుతి నగర్ లో సాకిరి చిన్నబ్బ తన భవనంలో అద్దెకు ఉంటున్న కే సరస్వతి మహిళలకు 6 లక్షల నగదు బాండ్ రాయించుకుని వడ్డీకి ఇచ్చాడు. అలాగే ఓ పెళ్లికి వెళ్లడానికి 12 గ్రాముల బంగారు కమ్మలను ఇవ్వగా పెళ్లికి పోయి తిరిగి వచ్చినా ఇవ్వకుండా ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులు పేర్కొన్నాడు. ఫిర్యాదు పై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# భక్తికి సరిహద్దులు లేవు..

## శ్రీ రాజరాజేశ్వరి దేవి చెంత విదేశీ భక్తుల సందడి...



రేణిగుంట:ఫిబ్రవరి 21,పెన్ పవర్
భక్తి మార్గానికి దేశ భాషలు అడ్డుకావని దైవచింతన సర్వమానవాళికి ఒకటేనని విదేశీ భక్తులు నిరూపించారు. స్థానిక శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయం శుక్రవారం విదేశీయుల రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సుమారు 32 దేశాలకు చెందిన 150 మంది భక్తులు ఒకేసారి అమ్మవారిని దర్శించుకోవడం విశేషం.
ఆలయ ప్రాంగణంలోని శివలింగానికి విదేశీ భక్తులు భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం నిర్వహించారు అనంతరం అమ్మవారికి కుంకుమార్చన



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం పరిసరాలలో మారుమోగిన శివనామ స్మరణ. భారతీయ సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతున్న విదేశీయులు హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివ స్తోత్రాలను స్పష్టంగా పఠిస్తుంటే స్థానిక భక్తులు మంత్రముగ్ధులయ్యారు. అనంతరం ఆలయ ధర్మకర్త మూర్తి స్వామి విదేశీయులను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.



అమ్మవారి మహిమను భారతీయ సంస్కృతిని వారు పాటిస్తున్న తీరును అభినందనీయమని ఆయన కొనియాడారు. తెలుగు నేల మీద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి కీర్తిని స్వదేశంలోనే కాకుండా ఇదే సెల్లో సైతం చాటి చెప్పేలా ఈ కార్యక్రమం సాగింది. సనాతన ధర్మం పట్ల పాశ్యత్తులకు ఉన్న మక్కువ చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

